క్లుప్తంగా

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కడవేర్గు గ్రామ శివారులో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల జాప్యంపై కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. పనులను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కొమ్ము రవి, ఆగంరెడ్డి, శ్రీకాంత్, వినీత్, రమేశ్, మహేశ్, బాలరాజు, బాలచంద్రం, రాజు, వెంకటస్వామి, నాగభూషణం, అంజయ్య, శ్రీనివాస్, నారాయణ, మల్లేశం, అయూబ్, నరేశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందేలా కృషి



మహేశ్‌కుమార్‌ను కలిసిన పవన్‌కుమార్ తదితరులు

నంగునూరు(సిద్దిపేట): పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్‌కుమార్ అన్నారు. యువజన విభాగం నాయకులు పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం కలిసి శాలువాతో సత్కరించారు. సిద్దిపేట నియోజకవర్గ స్థితిగతులను వివరించి పార్టీ పటిష్టానికి తాము చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్, గోపీకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. వారి వెంట వహబ్, కరుణాకర్, రసూల్, అజ్మత్, సందీప్, సాయి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం



సాయం అందజేస్తున్న బాపయ్య

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన నిరుపేద రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా నాయకుడు బాపయ్య ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు నగదు, బియ్యం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మండల అభివృద్ధికి రూ.1.10 కోట్లు

తొగుట(దుబ్బాక): మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.10 కోట్లు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడతామన్నారు. బండారుపల్లి, పెద్ద మాసాన్‌పల్లి, ఎల్లారెడ్డిపేట, తొగుట, కాన్గల్ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, ఘనపురం, వెంకట్రావుపేట, తుక్కాపూర్ గ్రామాలకు రూ.20లక్షల చొప్పున మంజూరైనట్టు చెప్పారు. నిధులు మంజూరు చేసిన మంత్రి కొండా సురేఖ, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడలతోనే స్నేహభావం



క్రీడా దుస్తులను అందజేసిన మాణిక్యరెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో మిట్టపల్లి మల్లవ్వ, రాజయ్యల స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలన్నారు. అనంతరం క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. నిర్వాహకులు గణేశ్, నాయకులు శ్రీనివాస్, భాను, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు.. తీసేనా పరుగు

- కంపుకొడుతున్న పాములపర్తి
- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని డ్రైనేజీల నిర్మాణం
- దోమల స్వైరవిహారం, రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



మురుగు కాల్వలో నిండిన చెత్తాచెదారం



మురుగు నీటిని చూపుతున్న గ్రామస్తుడు



ఇళ్ల ఎదుట పేరుకు పోయిన మురుగు

మర్కూక్(గజ్వేల్): గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మురుగు కాల్వల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. గతంలో మాజీ సీఎం కేసీఆర్ పర్యటించి గ్రామంలో తొలి గ్రామసభ నిర్వహించారు. కానీ ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంది. పాములపర్తి, పాతూరు గ్రామానికి సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి ఎస్సీపీఆర్ నిధుల నుంచి గతంలో రూ.5 కోట్ల నిధులు కేటాయించారు. గ్రామంలో 40 ఫీట్ల సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించేందుకు పనులు మొదలు పెట్టారు. కానీ గ్రామంలో 40 ఫీట్ల రోడ్డు సాధ్యం కాకపోవడంతో 25 ఫీట్ల సీసీ రోడ్డు, మురుగు కాల్వల పనులు కేవలం 30 మీటర్ల వరకు పనులు చేసి మధ్యలోనే వదిలి పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మురుగు కాల్వలను పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

ఇళ్లలోకి దుర్వాసన



ఇళ్ల ఎదుట మురుగు నీరు నిండి దుర్గంధం వెదజల్లుతోంది. రాత్రి సమయంలో దోమలు కుట్టడంతో రోగాల బారిన పడుతున్నాం. ఎంతో మంది అధికారులు వచ్చి పోతున్నారు తప్ప గ్రామ సమస్యను పట్టించుకోవడంలేదు. ఆరేళ్ల నుంచి ఈ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు.

– జమాల్పురం బాలబాయి, గ్రామస్తురాలు

పై అధికారుల దృష్టికి తీసుకెళ్తా

గతంలో పాతూరు, పాములపర్తికి రూ.5కోట్ల నిధులు కేటాయించారు. వెంటనే సీసీ రోడ్డుతో పాటు మురుగు కాల్వల పనులు మొదలు పెట్టాం. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మధ్యలోనే పనులు నిలిపివేసి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అసంపూర్తిగానే మురుగు కాల్వలు ఉన్నాయి. నెల కిందట గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.1.50 లక్షలు మంజూరు చేశారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– ఎండీ పాషా, పీఆర్ ఏఈ

కనులపండువగా లక్ష పుష్పార్చన



సామూహిక పూజల్లో పాల్గొన్న భక్తులు



అమ్మవారికి లక్షపుష్పార్చన

దుబ్బాక: మున్సిపల్ పరధిలోని చేర్వాపూర్ అనంత మహాలక్ష్మీ పద్మనాభస్వామి ఆలయంలో ఆదివారం ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు వేదపండితులు జయరామ శర్మ, రామకృష్ణశర్మల ఆధ్వర్యంలో 24వ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సామూహిక అభిషేకం, లక్షపుష్పార్చన కనుల పండువగా జరిగింది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం నిర్వహించనున్న కల్యాణోత్సవానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కొనసాగుతున్న సీఎం క్రికెట్ టోర్నీ



మెమెంటో అందజేస్తున్న రేందర్ రెడ్డి

సిద్దిపేటజోన్: స్థానిక క్రికెట్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ టోర్నీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గత నెలలో ప్రారంభమైన పోటీలు ప్రస్తుతం సెకండ్ రౌండ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఆదివారం వీకెండ్ కావడంతో క్రీడాభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ప్రతిభ చూపిన వారికి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మెమెంటో బహూకరించారు.

మిత్రుడి కుటుంబానికి స్నేహితుల సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

గజ్వేల్‌రూరల్: కుటుంబ పరిస్థితుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన మిత్రుడి కుటుంబానికి అతడి స్నేహితులు అండగా నిలిచారు. మండల పరిధిలోని జాలిగామకు చెందిన పరికి సుమన్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న సుమన్‌తోపాటు తోటి మిత్రులు ఆదివారం రూ.25 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో తోటి మిత్రులు ఎల్కంటి సురేశ్, సతీశ్, కృష్ణ, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, రాము, సుధాకర్, బాల్‌రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. చేరని నీరు

నంగునూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులు అసంపూర్తిగా వదిలేయడంతో చెరువులో నీరు చేరడంలేదని పీసీసీ సంయుక్త కార్యదర్శి యాదగిరి ఆరోపించారు. ఆదివారం ఖానాపూర్ లోని మొండి కుంట చెరువులను కార్యకర్తలతో కలసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నంగునూరు మండలంలో చేపట్టిన కాల్వలు అసంపూర్తిగా వదిలేయడంతో రంగనాయకసాగర్ నీరు చెరువులోకి చేరడంలేదన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోహెడరూరల్(హుస్నాబాద్): గురువులతో పూర్వ విద్యార్థులు

నంగునూరు(సిద్దిపేట): రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2004–05 బ్యాచ్‌కు చెందిన వారంతా పాఠశాలలో కలుసుకొన్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి గురువులైన కొండపాక ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, శోభారాణి, దుర్గయ్యను సన్మానించారు.

కోహెడలో..

కోహెడరూరల్(హుస్నాబాద్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 27 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దైవ దర్శనానికి వచ్చే భక్తులు అప్రమత్తం

ఎస్‌ఐ రాజు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజు

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రాజు సూచించారు. ఆలయ పరిసరాలలో పోలీస్ కళాబృందం, తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఆదివారం కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాలు, సామాజిక రుగ్మతలు, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌ఐ రాజు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న జాతరలో దొంగలు ఉంటారని భక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఒక వేళ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రాజు

తొగుట(దుబ్బాక): ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా బెజగం రాజు నియామకమయ్యారు. మండల ఇన్‌చార్జి మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎంపికచేశారు. ఉపాధ్యక్షుడిగా శాతని కనకయ్య, డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శిగా వంశీ, కార్యదర్శిగా బెజగం కనకరాజు, అధికార ప్రతినిధిగా కాసర్ల నవీన్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో నర్సింహులు, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ కూలీ బీమా ప్రవేశపెట్టాలి: డీబీఎఫ్

గజ్వేల్‌రూరల్: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు రైతుబీమా మాదిరిగానే కూలీ బీమాను ప్రవేశపెట్టాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరారు. ఉపాధిహామీ కూలీ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కొల్గూరులో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు అమలు చేస్తున్న రూ.2లక్షల ప్రమాద బీమాను రూ.10లక్షలకు పెంచాలని, పనులు చేపట్టిన కూలీకి రూ.600 ఇవ్వాలన్నారు. అలాగే పని కల్పించలేని పరిస్థితిలో నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మైసయ్య, జితేందర్ తదితరులున్నారు.

◆ నూతన కమిటీ నియామకం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి రెడ్డి ఐక్య సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎంపికచేశారు. అధ్యక్షుడిగా పుర్మ సుధీర్‌రెడ్డి, కార్యదర్శిగా నాగిరెడ్డి, కోశాధికారిగా నర్ర శ్రీనివాస్‌రెడ్డితో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

◆ బీజేపీ జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు

తొగుట(దుబ్బాక): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియామకమైన గంగాడి మోహన్‌రెడ్డికి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి సిద్దిపేట నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ సాధించామని, జిల్లాలో మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు.

◆ జెండా పండుగకు తరలిరండి

నంగునూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు జెండా పండుగ నిర్వహిస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లింగంగౌడ్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం అక్కేనపల్లి, గట్లమల్యాల, సంతోష్‌నగర్, మంగళవారం కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, బుధవారం జేపీతండా, దర్గపల్లి, బద్దిపడగ, గురువారం నర్మేట, అప్పలాయిచెర్వు, మైసంపల్లి గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తామన్నారు.



పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అవమానించడం అప్రజాస్వామికం

జేఏసీ ఛైర్మన్ నర్సయ్యపంతులు

చేర్యాల(సిద్దిపేట): జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండవేసి అవమానించడం అప్రజాస్వామికమని చేర్యాల రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష జేఏసీ చైర్మన్ వకలాభరణం నర్సయ్యపంతులు అన్నారు. స్థానిక పాతబస్టాండ్ వద్ద అఖిలపక్ష జేఏసీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన మాట్లాడారు. కొమ్మూరి ఈ చర్యకు బాధ్యత వహించి తన కార్యకర్తలచేత క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన

ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు అవమానించడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పాత బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. కార్యక్రమాలలో వెంకట్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, వెంకట్‌మావో, నారాయణరెడ్డి, రాజేందర్, శ్రీధర్, మధు, రామదాసు, సిద్దులు, తిరుపతి, సుదర్శన్, ఇన్నారెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీహరి, ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం



సమావేశంలో పాల్గొన్న కో-ఆర్డినేటర్, కౌన్సిలర్లు

సిద్దిపేట ఎడ్యుకేషన్: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో ఆదివారం నిర్వహించారు. స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రద్ధానందం మాట్లాడుతూ కౌన్సిలర్లు, పూర్వ విద్యార్థులతో సన్నాహక సమావేశం నిర్వహించామన్నారు. రెగ్యులర్ కళాశాలకు సమానంగా ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లలో కూడా ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఒక కొత్త వరవడికి నాంది పలికినట్లు చెప్పారు. స్టడీ సెంటర్‌లో పీజీ, డిగ్రీ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు అందరినీ ఒక చోటకు చేర్చే ఈ కార్యక్రమానికి అందరి భాగస్వామ్యం అవసరం అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసం పూర్వ విద్యార్థులు 97044 25028, 95810 72143 నంబర్లలో సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'లక్ష డప్పులు..' పోస్టర్ ఆవిష్కరణ



కొండపాక(గజ్వేల్): పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండపాక(గజ్వేల్): ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన 'లక్ష డప్పులు..వేల గొంతులు' మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం కుకునూర్‌పల్లి మండల అధ్యక్షుడు కిషన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 7న హైదరాబాద్‌లో జరిగే మహా ప్రదర్శన కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదగిరి, నరేశ్, స్వామి, మధు, మల్లేశం, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వేల గొంతుకలు వినిపిస్తాం..


మిరుదొడ్డి(దుబ్బాక): హైదరాబాద్‌లో జరగనున్న కార్యక్రమంలో లక్ష డప్పులు వేల గొంతులను వినిపిస్తామని అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు కాకి కొండల్ అన్నారు. భూంపల్లిలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కృపావరం, ప్రధాన కార్యదర్శి పార ప్రవీణ్, కార్యదర్శి యాదగిరి, నాయకులు రాజశేఖర్, మల్లయ్య, స్వామి, యాదగిరి, సురేశ్‌చ ఎల్లం, రాజు, మధు, ప్రశాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కోహెడరూరల్(హుస్నాబాద్): లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలని మండలంలోని రాంచంద్రపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రామస్వామి, లక్ష్మణ్, రవీందర్, రవి, బాబు, మహేందర్, శివ, రమేశ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం నేత వెంకట్‌మావో



మాట్లాడుతున్న వెంకట్‌మావో

చేర్యాల(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులు, ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని, దానిని వెంటనే సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్‌మావో డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విరుద్ధంగా ఉందని, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల మనుగడకు ఆటంకంగా మారిందన్నారు. దేశ సంపద మొత్తం కార్పొరేట్, బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ బడ్జెట్‌లో కూడా వారికే పెద్దపీట వేయడం సరైంది కాదని మండిపడ్డారు. ఈ విధానాలను వెంటనే నిలిపివేసి, బడ్జెట్ ఫలాలు శ్రామిక వర్గాలకు అందేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ సంఘం మండల కార్యదర్శి శ్రీనివాస్, సిద్దులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



సమావేశాన్ని ప్రారంభిస్తున్న సభ్యులు

గజ్వేల్‌రూరల్: లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ క్లబ్ 320డీ రీజియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిస్ట్రిక్ 320డీ గవర్నర్ నగేశ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ వ్యాపారరంగంలో రాణిస్తూ సేవా కార్యక్రమాలలో సంతోష్ తనదైన ముద్రను చాటుకున్నారని కొనియాడారు. లయన్స్ క్లబ్ ద్వారా మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. వైద్యం, ఆధ్యాత్మికం, సామాజికరంగాలతో పాటు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టిన పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ పాస్ట్ గవర్నర్ సూర్యరాజ్, డిస్ట్రిక్ వైస్ గవర్నర్ అమర్‌నాథ్‌రావు, విజయలక్ష్మి, పాస్ట్ గవర్నర్ రమేశ్, శ్రీనివాస్, శ్రీనివాస్, డిస్టిక్ గ్యాట్ టీమ్, కో రీజియన్ చైర్మన్లు, వివిధ క్లబ్‌ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మెట్టయ్య, పరమేశ్వరచారి, రాధాకృష్ణ, సంజయ్‌గుప్త, రాంఫణిధర్‌రావు, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరికి తెగులు.. రైతుకు దిగులు



హుస్నాబాద్‌రూరల్: మండలంలో రైతులు సాగుచేసిన వరికి తెగుళ్లు సోకి ఎండిపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాల్సిన ఏఈఓలు గ్రామాలకు రావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వరి పంటకు సోకిన తెగుళ్లకు ఏ మందులు వేయాలో తెలియని రైతులు ఎరువుల దుకాణదారులు ఇచ్చిన రసాయనాలను వేసి పెట్టుబడుల భారం పెంచుకుంటున్నారు. వ్యవసాయశాఖ జిల్లా అధికారులు స్పందించి పంటల సమయంలో ఏఈఓలు గ్రామాలకు వచ్చి రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.